మినీ కథ

# బెడిసి కొట్టిన ప్లాన్



— టి. వెంకటేష్

ఆవీథిలో కొత్తగా దిగిన వాణి అని అనబడే అమ్మాయిని చూసి మతి పోగొట్టుకున్నాడు కామేశ్. ఆమెను ఎట్లాగైనా ప్రేమించి తీరాలని నిర్ణయించుకొని ప్రతిరోజూ ఆమె వెంట కాలేజీవరకూ పోవడం- అట్నుంచి ఆమె రాక కోసం ఎదురు చూస్తుండ డమే చేస్తూ వుండేవాడు.

కానీ-

వాణికి కామేశ్ అంటే ఇష్టముండేది కాదు. కామేశ్‌ను మనసులో తిట్టుకొనేది కూడా. ఈ విషయం పాపం కామేశ్‌కి తెలియదు.

ఇలా యెన్నిరోజులని తిరుగుతాడు......? జోళ్ళు అరిగిపోవడమేకాక, కాళ్ళు పీకుతున్నాయని- ఓ రోజు "ఐ లవ్ యు" అని అమె ఎదుట సాహసించి కామేశ్ అంటే... వాణి మూతిని మూడొంకర్లు తిప్పి కోపంగా చూసి విసవిస నడుచుకుంటూ పోయింది.

ఈ విషయమే మిత్రుడు మూర్తి ముందుంచితే... అతడో పాడు సినిమాలో ఉపయోగించే వెత్త చిట్కాను చెవిలో వూదాడు. దానికే అదిరై ఇదరై పోయాడు కామేశ్. మరునాడే ఆ చిట్కాను అమలుపర్చాలని నిశ్చయించుకున్నాడు.

ఓ రోజు మామూలుగానే హంస నడకతో వాణి కాలేజికి వెడుతోంది. ఆమె వెనకాల కామేశ్ కూడ బాడీ గార్డ్‌లా అనుసరిస్తున్నాడు. ఇంతలో ఓ వ్యక్తి ఆమె చేతిలో హేండ్‌బ్యాగ్ లాక్కొని పరుగెడుతూ పోయాడు.

వాణి "దొంగ...దొంగ... నా బేగ్... నా బేగ్..." అని మామూలుగా సినిమాలో హీరోయిన్‌లా అరిచింది. వెంటనే కామేశ్ హీరోలా-

"మీరేం భయపడకండి మీ హేండ్ బ్యాగ్ ఇప్పుడే తెస్తా" అంటూ దొంగ పరుగెట్టిన దిక్కున పరుగెడుతూ పోయాడు.

మరో పది నిమిషాలు గడిచిన తరువాత కామేశ్ హీరోలా విజయగర్వంతో ఠీవిగా బేగ్‌తో తిరిగి రావడం చూసి వాణి విస్తుపోతూ ఆనంద పడింది.

బేగ్ అందుకుంటూ "థ్యాంక్స్ అండీ మీకు శ్రమ కల్గించాను" అంటూ బేగ్‌లో చెయ్యిపెట్టి చూసింది.

"దాందేముంది లేండి!" ఉబ్బితబ్బిబ్బవుతూ అన్నాడు కామేశ్.

"అరే... ఇందులో కాలేజీ ఫీజుకని వంద రూపాయిలు వుండాలి... లేవే..." గాభరాగా అంది.

కామేశ్‌కి గొంతులో ఏదో అడ్డుపడ్డట్టయింది.

"ఛీ... సిగ్గులేకపోతే సరి బేగ్‌లో డబ్బులు తీసి ఇవ్వడానికి..." కామేశ్ ముఖం మీదే తిట్టింది.

"నేను తియ్యలేదండి" గొంతు పెగుల్చుకుని అన్నాడు.

"ఎలానూ ఆ దొంగమీదకే వస్తుంది కదాని మీరే తీసేశారు. మీ మొహం చూస్తే చాలు మీది దొంగ మొహం అని తెలిసిపోతుంది" కోపంగా అంది వాణి.

"నాకేం తెలీదు మొర్రో" అని యెంత మొత్తుకున్నా "ఆడ వాళ్ల దగ్గర నుంచి డబ్బులు దొంగతనం చేయడానికి సిగ్గుండాలి... ఛీ" అంటూ అక్కడి నుంచి కోపంగా కదిలిపోయింది.

చిట్కా చెప్పిన మిత్రుడ్ని, వంద నోటు తీసేసి ఖాళీ బేగ్ చేతికి ఇచ్చిన ఆ కిరాయి దొంగను మనసులో నానా తిట్లు తిట్టుకుంటూ- పైకి భోరుమని యేడ్చాడు పాపం కామేశ్!

*


మీరు నిరుద్యోగులా?

అయితే ఈ సదవకాశం వినియోగించుకోండి.

డ్రాయింగ్ మరియు టైలరింగ్ టీచర్ల భర్తీ కొరకు A.P. స్టేట్ టెక్నికల్ బోర్డు నిర్వహించు పరీక్షలకు, ప్రభుత్వం అందించు స్వశక్తి, కృషి మొ॥ లోన్సు తో స్వయం ఉపాధి కొరకు క్రింది శిక్షణలు ఇవ్వబడుచున్నవి.

1. డ్రాయింగ్, కార్పెంటర్స్.
2. టైలరింగ్ & యంబ్రాయిడరీ (Modren)
3. రేడియో, టేపురికార్డర్, టి.వి.
4. ఎలక్ట్రీషియన్, A.C. (మోటార్ వైండింగ్, " D.C. (కార్ డైనమో, సెల్ఫ్ స్టార్టర్స్)
5. ఎయిర్ కండీషన్ (A/C)
6. ప్రింటింగ్ & కంపోజింగ్, ఇవికాక

S.S.C మరియు మెట్రిక్ లకు అతిస్వల్పకాలంలో శిక్షణ ఇవ్వబడును.

విద్యార్హత: 7th పాస్ నుండి డిగ్రీ వరకు. స్త్రీ, పురుషులకు వేర్వేరు ఉచిత హాస్టలు వసతి. (భోజన వసతి కూడా కలదు)

అప్లికేషన్ వివరములకు Rs: 5/- M.O. ద్వారా క్రింది అడ్రసుకు పంపి పొందగలరు.

డ్రాయింగ్, టైలరింగ్, ఎలక్ట్రానిక్స్ కోర్సుల శిక్షణకు (ఉద్యోగములకు) స్త్రీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడు చున్నవి.

సెక్రటరీ:

సూర్య టెక్నికల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూషన్

Regd by. A.P. Govt., No. 126/88.

కృష్ణాహోటల్ సెంటర్
అజిత్‌సింగ్‌నగర్, విజయవాడ-15

shah-dass



క్రమశిక్షణతో కూడిన విద్యకై చేర్చండి! చేర్పించండి!!

సం॥నకు రూ. 9,100/-లు. స్కాలర్‌షిప్పు లభించగల కోరుకొండ మరియు తాడికొండ నవోదయ ప్రవేశ పరీక్షలందు అత్యుత్తమ శిక్షణద్వారా ప్రతిష్ఠాకరమైన ర్యాంకులను సాధిస్తున్న ఏకైక విద్యాసంస్థ.

విజయలక్ష్మి ట్యుటోరియల్ కాలేజి

10/2, అరండల్‌పేట, గుంటూరు-2. Ph 31406

1 నుండి 10 వతరగతి వరకు తెలుగు మరియు ఇంగ్లీషు మీడియాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందముచే అత్యాధునిక పద్ధతులలో శిక్షణ ఇవ్వబడును.

ఇంటిని మరపించు చక్కని హాస్టలు వసతి కలదు!

డైరెక్టర్: M. పుల్లారెడ్డి B.A.,
ప్రిన్సిపాల్: B. పున్నయ్య B.A.,

JAYALAXMI